LVPEI
So that all may see
L V Prasad Eye Institute

**పత్రికా ప్రకటన**

# గుళ్లపల్లి ఎస్ రావుకు ఆక్స్‌ఫర్డ్ కాంగ్రెస్ గౌరవం

- డా గుళ్ళపల్లి ఎన్ రావు యూకెలోని ఆక్స్‌ఫర్డ్‌లో 106వ ఆక్స్‌ఫర్డ్ ఆఫ్థాల్మలాజికల్ కాంగ్రెసులో 2023 సంవత్సర డోయ్నె ఉపన్యాసం వెలువరించారు.
- ఉపన్యాస 106-సంవత్సర చరిత్రలో ఈ ఉపన్యాసాన్ని ఇస్తున్న మొట్టమొదటి భారతీయ ఆఫ్థల్మాలజిస్ట్ డా రావు
- ఉపన్యాస శీర్షిక: ఎ కార్నియా కేర్ సిస్టమ్: ఎవల్యూషన్

ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) స్థాపనాధ్యక్షులు డా గుళ్ళపల్లి ఎన్ రావు 2023 జులై 4వ తేదీన ఆక్స్‌ఫర్డ్ ఆఫ్థాల్మలాజికల్ కాంగ్రెసులో ప్రతిష్ఠాత్మక డోయ్నె ఉపన్యాసాన్ని వెలువరించారు. 1917వ సంవత్సరంలో ప్రొఫెసర్ రాబర్ట్ డోయ్నె స్మృతిలో పేరుపెట్టబడిన ఈ ఉపన్యాసం ఆఫ్థల్మాలజీలో అతి ప్రాచీనమైన ఉపన్యాసం. డా రాబర్ట్ డోయ్నె మొట్టమొదటి అధ్యయన నేత్ర విభాగమయిన ఆక్స్‌ఫర్డ్ ఐ హాస్పిటల్ స్థాపకులు మరియు ఆయన ఆక్స్‌ఫర్డ్‌లో మొట్టమొదటి రీడర్. ఈ ఉపన్యాస 106-సంవత్సర చరిత్రలో ఈ ఉపన్యాసాన్ని వెలువరిస్తున్న మొట్టమొదటి భారతీయ ఆఫ్థల్మాలజిస్ట్ డా రావు.

డా రావు 106వ ఆక్స్‌ఫర్డ్ ఆఫ్థాల్మలాజికల్ కాంగ్రెసులో భాగంగా ఈ డోయ్నె ఉపన్యాసాన్ని వెలువరించారు. ఆక్స్‌ఫర్డ్ ఆఫ్థాల్మలాజికల్ కాంగ్రెస్ ఆక్స్‌ఫర్డ్‌లో జరిగే యూకె-స్థానిక మరియు అంతర్జాతీయ ఆఫ్థల్మాలజిస్టుల వార్షిక సమావేశం. ఈ సంవత్సరం కాంగ్రెస్ యూకెలోని ఆక్స్‌ఫర్డ్‌లో జరిగింది. 1909లో రాబర్ట్ డోయ్నెచే స్థాపించబడిన ఈ కాంగ్రెస్ యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఆఫ్థల్మాలజిస్టులకోసం చాలాకాలంగా ఉంది. ప్రతిష్ఠాత్మక డోయ్నె ఉపన్యాసం 1917లో రాబర్ట్ డోయ్నె మరణించిన ఒక సంవత్సరం తరువాత ప్రారంభించబడింది.

“106వ డోయ్నె ఉపన్యాసాన్ని వెలువరించడానికి డా గుళ్ళపల్లి ఎన్ రావును ఆహ్వానించడం ఎంతో ముదావహం. అత్యంత విజయవంతమైన ఆఫ్థల్మాలజిస్టుగా, దూరదృష్టిగల నాయకుడిగా మరియు సంభాషణ కర్తగా ఆయన ఖ్యాతికి ఆయన అత్యంత అర్హులు. ‘ఎ కార్నియా కేర్ సిస్టమ్: ఎవల్యూషన్’ అంశంపై ఆయన చేసిన ఉపన్యాసం అద్భుతంగా, ఆకర్షణీయంగా మరియు స్ఫూర్తిదాయకంగా ఉంది. ఆయన అందుకున్న ఘన ప్రశంసలు ఆయన పొందుతున్న గౌరవానికి  కొలమానం కాదు. అతని డోయ్నె ఉపన్యాసం మా కార్యక్రమాలకు నిజంగా హైలైట్,” అన్నారు **డా టిమోతీ డాట్స్, 106వ ఆక్స్‌ఫర్డ్ ఆఫ్థాల్మలాజికల్ కాంగ్రెస్ మాస్టర్.**

ప్రపంచంలో అత్యధిక కార్నియా అంధత్వ భారం భారతదేశంమీద ఉన్నది. ద్విపార్శ్వ కార్నియల్ అంధత్వమున్న 1.3 మిలియన్ ప్రజల వ్యాధి భారం భారతదేశంపై ఉన్నదని అంచనా. కార్నియా అపారదర్శకత వచ్చిందంటే, చూపు పునరుద్ధరించడానికి ఒకే మార్గం కార్నియా మార్పిడి. డోయ్నె ఉపన్యాసంకొరకు, ఏ విధంగా ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య

విజ్ఞాన సంస్థ తన కార్నియా విభాగాన్ని ప్రపంచంలోనే అతి పెద్ద ఇటువంటి విభాగంగా తయారుచేసి, అభివృద్ధి చేసిందనే విషయంగురించి డా రావు మాట్లాడారు. ఈ విభాగానికి మద్దతునిస్తున్న నేత్రనిధి ఆసియా పసిఫిక్ ప్రాంతంలోనే అతి పెద్దది మరియు అత్యధిక సంఖ్యలో కార్నియా మార్పిడులు చేస్తున్న హైదరాబాద్ ప్రాంగణం అతి పెద్ద కార్నియా సేవ.

ఎల్విపిఇఐలో కార్నియా సేవ 1987లో ప్రారంభమయింది. హైదరాబాదులో 1989లో రామాయమ్మ అంతర్జాతీయ నేత్రనిధితో ఎల్విపిఇఐ నేత్రనిధి వ్యవస్థ ప్రారంభమయింది. ఇది ఆసియాలో అతి పెద్ద నేత్రనిధి వ్యవస్థ అవడమే కాకుండా, భారతదేశంలో దృష్టి-పునరుద్ధరించే దాతల కార్నియాలను అందజేస్తున్న అతి పెద్ద ప్రదాత. అల్ప-ఆదాయ సందర్భంలో ఇటువంటి సౌకర్యాల విలువ ప్రాముఖ్యతను డా రావు వివరించారు. కార్నియా కార్యక్రమాన్ని బలపరిచే విద్య మరియు శిక్షణా కార్యక్రమాలను కూడా ఆయన విశదీకరించారు. ఎల్విపిఇఐలో కార్నియా సేవ నేడు శాంతిలాల్ సంఘ్వీ కార్నియా ఇన్స్టిట్యూట్ అని పిలువబడుతున్న ఒక అత్యుత్తమ శ్రేణి సంస్థ మరియు ఒక అంతర్జాతీయ వనరుల కేంద్రంగా పరిణామం చెందింది.

గత డోయిన్ ఉపన్యాసాల జాబితా చూడటానికి ఇక్కడ క్లిక్ చెయ్యండి:
https://www.ooc.uk.com/past_doyne_lectures.html

**డా గుళ్ళపల్లి ఎన్ రావు:** ప్రపంచంలోని 80 మంది ప్రముఖ అకడెమిక్ నేత్ర వైద్య నిపుణుల సంఘం 'అకాడెమియా ఆఫ్థల్మలాజికా ఇంటర్నేషనలిస్'కు డా రావు పూర్వ అధ్యక్షులు. ఆయనకు 300కు పైగా సహచరులు సమీక్షించిన పరిశోధనా ప్రచురణలున్నాయి; అనేక పత్రికలలో సంపాదక వర్గ పదవులు నిర్వహించారు; ప్రపంచంలోని అనేక విశ్వవిద్యాలయాలలో విజిటింగ్ ప్రొఫెసరుగా ఉన్నారు; మరియు అనేక ఇపోనిమస్ ఉపన్యాసాలతోసహా అంతర్జాతీయ సమావేశాలలో ఆహ్వానిత ప్రొఫెసరుగా ఉన్నారు. ఆయన ఇంటర్నేషనల్ ఏజన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ (ఐఎపిబి) పూర్వ అధ్యక్షులు మరియు సీఈఓ కూడా. ఈ పదవిలో ఆయన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబల్యూహెచ్ఓ)తో ఒక భాగస్వామ్య కార్యక్రమం మరియు నివారించగల అంధత్వ నిర్మూలనకు ప్రపంచవ్యాప్త కార్యక్రమమయిన 'విజన్ 2020: ది రైట్ టు సైట్'లో ఒక కీలక పాత్ర వహించారు.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం. అనేక అంతర్జాతీయ మరియు జాతీయ సంస్థల, ఎల్విపిఇఐ వైద్యులు మరియు శాస్త్రవేత్తల క్రియాశీల సహకారంతో ఎల్విపిఇఐ నేత్ర పరిశోధనలో అత్యాధునికతకై కూడా పనిచేస్తున్నది. వారి పని కంటివ్యాధుల జన్యు మరియు పరమాణు ప్రాతిపదికను పరిశోధించడంనుంచి దృష్టి-ప్రమాదకర పరిస్థితులను నిర్వహించే సృజనాత్మక రీతులను చేరుకోవడం వరకూ విస్తరించి ఉన్నది. వారు కొత్త మందులు మరియు పరికరాల భద్రత మరియు సామర్థ్యాన్ని అంచనా వేసే అనేక వైద్య విచారణలలో కూడా పాల్గొంటారు. ఇప్పటివరకూ సంస్థ 5000కు పైగా ప్రచురణలను ప్రచురించింది. గత రెండు సంవత్సరాలు వరుసగా శాన్ఫోర్డ్ విశ్వవిద్యాలయ అధ్యయనం అనేక ఎల్విపిఇఐ పరిశోధకులను మొదటి 2% ప్రపంచ నేత్ర పరిశోధకులలో శ్రేణీకరించింది. ఎల్విపిఇఐలోని పరిశోధనా కృషికి నిధులు అనేక పోటీ గ్రాంటులు మరియు దాతృత్వ విరాళాలద్వారా సమకూరుతున్నాయి.